RNI-TELTEL/2017/72695

6 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :183

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేసీఆర్ ప్రభుత్వంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయి



హైదరాబాద్(శుభ తెలంగాణ): అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిందన్నారు కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి. ప్రభుత్వ భూములను అమ్మితేనే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి ఉందన్నారు. మద్యం టెండర్ల ద్వారా వచ్చిన డబ్బులతో ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని వసతులు ఉన్నా... ప్రస్తుతం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. రైతును రాజును చేస్తానన్న కేసీఆర్ ప్రభుత్వంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ రాష్ట్రంలో మాత్రం సీఎం కేసీఆర్ అమలు చేయకుండా.. రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేయడం సిగ్గుచేటన్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూర్ లో తెలంగాణ బీజేపీ

వివరాలు 2లో..

## ఇండియాతో బీజేపీలో వణుకు

- అందుకే దేశం పేరు మార్చే యోచన.. దేశం పేరు మార్పు వార్తలపై తీవ్రంగా మండిపడ్డ ఇండియా కూటమి నేతలు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే: జైరాం
- దేశం పేరు మార్చే హక్కు లేదు: పవార్
- భారత్ మాతాకీ జై అని అమితాభ్ ట్వీట్

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): జీ20 సదస్సుకు సంబంధిం చిన విందు ఆహ్వానపత్రికలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా పేర్కొనడంపై తీవ్ర దుమారం రేగుతోంది. తమ కూటమి పేరును 'ఇండియా'గా పెట్టుకో వడంతో బీజేపీ తీవ్రంగా భయపడుతోందని కాంగ్రెస్ మండి పడింది. ఆ పేరు కమలనాథుల్లో వణుకుపుట్టిస్తోందని ఎద్దేవా చేసింది.



## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి..

- రూ.700 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్న దుబాయ్ సంస్థ
- కేటీఆర్‌తో నాఫ్కో సీఈవో ఖాలీద్ అల్ ఖతిబ్ బృందం భేటీ
- తెలంగాణలో అగ్నిమాపక సామగ్రి తయారు చేస్తామని వెల్లడి
- భారత్ డిమాండ్‌కు సరిపోయేలా తెలంగాణలో అగ్నిమాపక సామగ్రి తయారీ ప్లాంట్

వివరాలు 2లో..

# వర్ష బీభత్సం!

### 6 గంటల్లోనే 20 సెం.మీ. మియాపూర్‌ను ముంచెత్తిన కుండపోత వాన

- కూకట్‌పల్లిలో 18.8జీ మాదాపూర్‌లో 15.9జీ
- జీడిమెట్లలో 15.8 సెంటీ మీటర్ల వర్షపాతం
- కుంభవృష్టితో హైదరాబాద్ నగరం గజగజ
- ఈ నెల్లో రికార్డు.. సాధారణం కంటే 16 రెట్లు
- బస్తీ నుంచి అపార్టుమెంట్ల దాకా జలదిగ్బంధం
- నాలాలో పడి నాలుగేళ్ల బాలుడి దుర్మరణం
- ఇంట్లోనే విద్యుత్తు షాక్‌కు గురై గర్భిణి మృతి
- భూపాలపల్లి జిల్లాలో పిడుగుపాటుకు
- ముగ్గురి మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉదయం ఇంకా పూర్తిగా తెల్లారలేదు! తలుపు తీసి చూస్తే.. జోరు వాన! హోరు గాలి! కేవలం నాలుగైదు గంటల్లోనే హైదరాబాద్ నగరమంతా కుంభవృష్టి! ఒక్క మియాపూర్‌లోనే ఉదయం 4 నుంచి 10 గంటల వరకూ ఆరు గంటల్లో 20.10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కూకట్‌పల్లిలో 18.8 సెంటీ మీటర్లుబీ మాదాపూర్‌లో 15.9 సెంటీ మీటర్లుబీ జీడిమెట్లలో 15.8 సెంటీ మీటర్లుబీ గాజుల రామారంలో 12.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందంటే వర్ష బీభత్సాన్ని అర్థం చేసుకోవచ్చు. అలాగే, కొన్ని జిల్లాల్లోనూ వరుణుడు దంచి కొట్టాడు. సంగారెడ్డి జిల్లా మనోహరా బాద్‌లో 14.02 సెంటీ మీటర్లుబీ తూప్రాన్‌లో 13.54 సెంటీ మీటర్లుబీ చిన్న శంకరం పేటలో

వివరాలు 2లో..

## 10 లక్షల మందితో.. కాంగ్రెస్ బహిరంగ సభ.. 17న పరేడ్ గ్రౌండ్‌లో



గొప్ప సందేశం ఇవ్వనున్న సోనియా..

గ్రౌండ్ ఇవ్వకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు

ప్రభుత్వమే కుట్రదారు.. అయినా సభ ఆపం..

ఔటర్ బయటైనా నిర్వహిస్తాం

టీపీసీసీ విస్తృత సమావేశంలో రేవంత్..

సీడబ్ల్యూసీ సమావేశం ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలకు అనుబంధంగా ఈ నెల 17న పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన బహిరంగ సభను 10 లక్షల మందితో భారీగా నిర్వహించనున్నట్లు

వివరాలు 2లో..

# ఇండియా.. ఇక భారత్!



వివరాలు 2లో..

## పేరు మార్చాలని మోదీ సర్కారు నిర్ణయం?

### జీ20 ఆహ్వాన పత్రికలో రాష్ట్రపతిని 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా ప్రస్తావన

On the occasion of G20 Summit

सत्यमेव जयते

The President of Bharat
requests the pleasure of the company of
Shri Dharmendra Pradhan
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs

RSVP
Protocol Section
Ministry of External Affairs

Venue
Multifunction Hall,Level-3,
Bharat Mandapam,
New Delhi.

ప్రధాని ఇండొనేసియా పర్యటన

నోట్‌లోనూ 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్'

పేరు మార్పుపై పార్లమెంటులో బిల్లు!

సాధారణ మెజారిటీతో సవరిస్తే చాలు

రాజ్యాంగంలో ఇప్పటికే ఈ రెండు పేర్లూ

1వ అధికరణలో 'ఇండియా, దటీజ్ భారత్'

రాజ్యాంగ సభలోనూ దీనిపై విస్తృత చర్చ

దేశం నుంచి విడిపోయే హక్కు లేకుండా

'రాష్ట్రాల యూనియన్'గా పేర్కొన్న వైనం

న్యూఢిల్లీ, : మోదీ ప్రభుత్వం దేశం పేరును మార్చబోతోందా? 'ఇండియా' స్థానంలో 'భారత్' అని తీసుకురానుందా..? విపక్షాల 'ఇండియా' కూటమికి భయపడే ఇలా పేరు మార్చుతోందా..? తాజా పరిణామాలు అవుననే సూచిస్తున్నాయి. జీ-20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈ నెల 9న ఇచ్చే విందుకు రమ్మంటూ ఆయా దేశాల అధినేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరిట పంపిన ఆహ్వాన పత్రంలో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులు 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పేర్కొనడం సంచలనం సృష్టించింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ తదితర హేమాహేమీలు హాజరవుతున్న అంతర్జాతీయ సదస్సులో రాష్ట్రపతిని సంభోదించే తీరును మార్చడం అత్యంత గణనీయమైన మార్పుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఒక అధికారిక కార్యక్రమంలో ఇండియా పేరును భారత్ అని మార్చడం ఇదే తొలిసారి అని అధికార వర్గాలు అంటున్నాయి. అంతేగాక విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేసిన జీ-20 బుక్‌లెట్‌లో కూడా 'భారత్' అనే పేర్కొన్నారు. జీ-20 కూటమి అధ్యక్ష స్థానంలో ఉన్న భారతదేశం గురించి అందులో వివరిస్తూ.. 'భారత్, ప్రజాస్వామ్యానికి తల్లి (ద మదర్ ఆఫ్ డెమోక్రసీ)'

# ఇండియా.. ఇక భారత్!

- మొదటి పేజి తరువాయి

అనే శీర్షిక పెట్టారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రధాని మోదీ ఇండొనేసియా పర్యటనకు సంబంధించి అధికారిక నోట్‌లోనూ 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్'గా పేర్కొనడం విశేషం. ఆయన మంగళ, బుధవారాల్లో జకార్తాలో పర్యటించనున్నారు. ఏషియన్-ఇండియా, తూర్పు ఆసియా సదస్సుల్లో పాల్గొననున్నారు. పార్లమెంటు ఆమోదించకముందే ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా ప్రస్తావించడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అయితే అధికార వర్గాలు మాత్రం దేశానికి భారత్ అని అధికార నామం ఇప్పటికే ఉందని అంటున్నాయి. రాజ్యాంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారని, 1946-48 మధ్య రాజ్యాంగ అసెంబ్లీలో ఈ విషయంపై లోతుగా చర్చ కూడా జరిగిందని తెలిపాయి. రాజ్యాంగంలోని మొదటి అధికరణలో.. ఇండియా అంటే భారత్, ' రాష్ట్రాల సంఘం'గా ఉంటుందన్న వాక్యాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలో ఇక నుంచి ఇండియా అని ఉన్న చోటల్లా భారత్ అని మారుస్తూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మొదటి అధికరణను సవరించే బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని అంటున్నారు. ఈ నెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇంతవరకు ఎజెండా బహిర్గతం కాకపోయినా.. భారత్‌గా మార్చే బిల్లు ఉండొచ్చని రాజకీయ వర్గాల అంచనా.

### సంఘ్ అధినేత సూచన

ఇండియా పేరును భారత్‌గా మార్చాలని ఆర్ఎస్ఎస్ ఏనాటి నుంచో కోరుతోంది. ఇటీవల సంఘ్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ ఇదే సూచన చేశారు. కొన్ని శతాబ్దాలుగా దేశాన్ని భారత్‌గా పిలుస్తున్నారని గుర్తుచేశారు. ఇండియా పేరును భారత్‌గా మారుస్తూ రాజ్యాంగ సవరణ చేయాలని పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో బీజేపీ రాజ్యసభ సభ్యులు నరేశ్ బన్సల్, హర్‌నాథ్‌సింగ్ యాదవ్ డిమాండ్ చేశారు కూడా. ఇవన్నీ పక్కనపెడితే.. బీజేపీకి వ్యతిరేకంగా దేశంలో 28కిపైగా రాజకీయ పక్షాలు ఏకతాటిపైకి రావడం.. సీట్ల సర్దుబాటుకు నిర్ణయం తీసుకోవడం కమలనాథులను కలవరపరుస్తున్నట్లు స్పష్టమవుతోంది. విపక్షాల ప్రయత్నాలు, ప్రజాసమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇండియా పేరును భారత్‌గా మార్చాలన్న అంశాన్ని తెరపైకి తెచ్చినట్లు కనిపిస్తోంది.

### సుప్రీంకోర్టు ఏమన్నది..?

ఇండియా పేరును భారత్‌గా మార్చాలని గతంలో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు కూడా దాఖలయ్యాయి. అలా దాఖలైన పిల్‌పై 2016 మార్చిలో నాటి సీజేఐ జస్టిస్ టీఎస్ ఠాకూర్, జస్టిస్ యుయు లలిత్‌తో కూడిన ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. పిల్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించింది. 'భారత్ అని పిలుస్తారా..? అలాగే పిలుచుకోండి. అలాగే కొందరు ఇండియా అని పిలుచుకుంటారు.. పిలుచుకోనివ్వండి' అని జస్టిస్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. నాలుగేళ్ల తర్వాత 2020లో కూడా ఇలాంటి వ్యాజ్యమే దాఖలైంది. అప్పుడు కూడా కోర్టు విచారణకు స్వీకరించేందుకు అంగీకరించలేదు. ఈ వ్యాజ్యాన్ని వినతి రూపంలో మార్చి.. సముచిత నిర్ణయం తీసుకునేందుకు కేంద్రప్రభుత్వానికి పంపాలని సూచించింది.

### రాజ్యాంగ రచన సమయంలోనే చర్చ

రాజ్యాంగంలోని ఒకటో ఆర్టికల్‌లో 'ఇండియా.. దటీజ్ భారత్' అని పేర్కొన్నారు. రాజ్యాంగ సభ ఏర్పడకముందు దేశాన్ని భారత్, ఇండియా, హిందూస్థాన్ అని పిలిచేవారు. దరిమిలా స్వతంత్ర భారతాన్ని ఏమని పిలవాలన్నదానిపై రాజ్యాంగ సభలో విస్తృత చర్చలు సాగాయి. భారత ఉపఖండాన్ని ఇండియా అని పిలుద్దామా.. భారత్ అని పిలుద్దామా అని రాజ్యాంగ ముసాయిదా రచనాసంఘం చర్చించింది. పలువురు 'భారత్'వైపు మొగ్గుచూపగా.. ఎక్కువ మంది 'ఇండియా'కు సుముఖత చూపారు. దాంతో 'ఇండియా, దటీజ్, భారత్, రాష్ట్రాల సంఘం' అని ఒకటో అధికరణను రాజ్యాంగ సభ 1949 సెప్టెంబరు 1న ఆమోదించింది. ఈ అధికరణ భారత సమైక్యతను నొక్కిచెప్పింది. అలాగే భారత్ ఏకీకృత రాజ్యం కాదని.. 'రాష్ట్రాల సంఘం'గా పేర్కొంది. దేశం నుంచి విడిపోయే హక్కు రాష్ట్రాలకు లేదని స్పష్టత ఇచ్చేందుకే 'రాష్ట్రాల సంఘం'గా పేర్కొన్నామని అంబేడ్కర్ ఈ ఆర్టికల్‌పై వివరణ ఇచ్చారు. కాగా, 'రిపబ్లిక్ ఆఫ్ ఇండియా' పేరును భారత్‌గా మార్చాలంటే రాజ్యాంగానికి ఎన్నో సవరణలు చేయాల్సి ఉంటుందని రాజ్యాంగ నిపుణుడు పీడీటీ ఆచారి తెలిపారు. "ఐరాసలో మన దేశం పేరు 'రిపబ్లిక్ ఆఫ్ ఇండియా' అని ఉంది. రేపు రిపబ్లిక్ ఆఫ్ భారత్‌గా మార్చాల్సి ఉంటుంది. అన్ని దేశాలకు సంబంధిత సమాచారం పంపాల్సి ఉంటుంది' అని వివరించారు.

### 'భారత్' సవరణ ఎలా..?

ఇండియా పేరును అధికారికంగా 'భారత్' అని మాత్రమే ఉంచాలని కేంద్రం నిర్ణయించుకుంటే.. రాజ్యాంగంలోని ఒకటో అధికరణను సవరిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాల్సి ఉంటుంది. సాధారణ మెజారిటీతో గానీ.. ప్రత్యేక మెజారిటీతో గానీ సవరణ చేపట్టేందుకు 368 అధికరణ అనుమతిస్తోంది. కొత్త రాష్ట్రం ఏర్పాటు, లేదంటే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రాజ్యసభలో సీట్ల కేటాయింపు వంటి కొన్ని అధికరణలను.. సాధారణ మెజారిటీతో అంటే.. సభకు హాజరైన ఎంపీల్లో 50 శాతం కంటే ఎక్కువ మంది మద్దతుతో ఆమోదించవచ్చు. ఒకటో అధికరణతో పాటు రాజ్యాంగంలో ఇంకేవైనా మార్పులు చేయాలనుకుంటే.. ప్రత్యేక మెజారిటీతో.. అంటే సభకు హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతులకు తక్కువ కాకుండా ఓటేయాల్సి ఉంటుంది.

### పేరు మారితే డాట్ ఇన్ వెబ్‌సైట్ల పరిస్థితి..?

ఇండియా పేరుని భారత్‌గా మారిస్తే డాట్ ఇన్ (.ఇన్) పేరిట ఉన్న వెబ్‌సైట్ల పరిస్థితి ఏమిటనే అంశం కూడా తెరపైకి వచ్చింది. వెబ్‌సైట్ అడ్రస్‌ల విషయానికొస్తే కంట్రీ కోడ్ టాప్ లేయర్ డొమైన్ (సీసీటీఎల్‌డీ) ప్రకారం ఇండియాలోని వెబ్‌సైట్లను డాట్ ఇన్ రిజిస్ట్రీతో గుర్తిస్తారు. వీటిని ఎన్ఐఎక్స్ఐ అనే సంస్థ రూపొందిస్తుంది. దీనికితోడు డాట్ ఇన్‌ను నిర్దిష్ట ప్రయోజనం కోసం కొన్ని వెబ్‌సైట్లకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఉదాహరణకు జీవోవీ.ఇన్ అనేది భారత ప్రభుత్వం ఉపయోగిస్తుండగా.. ఎంఐఎల్.ఇన్‌ను మిలిటరీ వినియోగిస్తుంది. టీఎల్‌డీలు అన్ని దేశాల వెబ్‌సైట్లకు ఒక గుర్తింపునిస్తాయి. డాట్ ఇన్ ఉంటే అది ఇండియన్ వెబ్‌సైట్ అని సులువుగా గుర్తించవచ్చన్నమాట. భవిష్యత్‌లో ఇండియాను ప్రపంచమంతా భారత్ అని పిలవాల్సి వస్తే... మన దేశ వెబ్‌సైట్లకు కూడా కొత్త టీఎల్‌డీ ఉండడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే జరిగితే.. డాట్ బీహెచ్ లేదంటే డాట్ బీఆర్, డాట్ బీటీలను పరిశీలించవచ్చు. అయితే ఇప్పటికే బ్రెజిల్ డాట్ బీఆర్, బహ్రెయిన్ డాట్ బీహెచ్, భూటాన్ డాట్ బీటీలను వాడుతున్నాయి. అయితే.. ఇండియా పేరు భారత్‌గా మారినంత మాత్రాన ప్రస్తుతం వాడుతున్న డాట్ ఇన్ డొమైన్ ఉన్న వెబ్‌సైట్లకు ఎటువంటి ఆపరేషన్ సమస్యా ఉండదన్న విషయాన్ని గమనించాలి.

# వర్ష బీభత్సం!

- మొదటి పేజి తరువాయి

12.42 సెంటీ మీటర్లుబీ మాసాయిపేటలో 12.02 సెంటీ మీటర్లుబీ ములుగు జిల్లా గోవిందరావు పేటలో 9.6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా జన జీవనం అతలాకుతలమైంది. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్నారై కాలనీకి చెందిన నాలుగేళ్ల బాలుడు నాలాలో పడి ప్రాణాలు కోల్పోయాడు. సూర్యాపేట్ జిల్లా మిర్యాలగూడకు చెందిన సంతోష్ రెడ్డి, దివ్య శ్యామల ప్రగతినగర్‌లో ఉంటున్నారు. వారికి కుమార్తె కార్తి ఆరోహి (7), కుమారుడు మిథున్ రెడ్డి (4) ఉన్నారు. వీరి అపార్టుమెంట్ ముందు నుంచే నాలా ప్రవహిస్తోంది. నాలాపై అప్పటికే కాలనీవాసులు బండలు పరిచారు. కానీ, వాటిలో ఒక బండ తెరిచి ఉంది. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి ఆడుకుంటూ బయటకు వెళ్లిన బాలుడు మిథున్ రెడ్డి నాలాలో పడిపోయాడు.

కొద్దిసేపటి తర్వాత కుమారుడు నాలాలో పడిపోయినట్లు సీసీ ఫుటేజ్‌లో గుర్తించిన తల్లిదండ్రులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాదాపు ఐదు గంటలపాటు గాలించగా సాయంత్రం 6 గంటల సమయంలో బాలుని మృతదేహం తుర్క చెరువులో లభించింది. అలాగే, బాలానగర్ పరిధిలోని మాధవీ నగర్‌లో ఉదయం నుంచీ కురుస్తున్న వర్షంతో ఇంట్లోకి చేరిన నీటిని ఆటో డ్రైవర్ అస్లాం భార్య, గర్భిణి షేక్ నిషాద్ పర్వీన్ (22) బయటకు ఎత్తిపోశారు. నేల ఆరేందుకు ఫ్యాన్ స్విచ్ వేయగానే కరెంట్ షాక్‌కు గురై మరణించారు. భూపాలపల్లి జిల్లాలో వేర్వేరుగా జరిగిన ఘటనల్లో పిడుగు పాటుకు ముగ్గురు మరణించారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. చిట్యాల మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన చిలువేరి సరిత (40), నేర్పాటి మమత (35) మిరప నారు నాటేందుకు వెళ్లారు. భారీ వర్షం కురుస్తుండటంతో సరిత, మమతతోపాటు సమ్మయ్య, అతడి భార్య కొమురమ్మ, కొడుకు కుమార్, పర్లపెల్లి భద్రమ్మ, మైదం ఉమ పక్కనే ఉన్న వేపచెట్టు కిందకు చేరారు. అదే సమయంలో పిడుగుపడటంతో సరిత, మమత అక్కడికక్కడే మృతి చెందారు. కాటారం మండలం దామెరకుంటలో కౌలు రైతు గూడూరి రాజేశ్వర్‌రావు (45) పొలంలో కలుపు తీసి ఒడ్డున వేస్తుండగా పిడుగు పడి మరణించాడు. మెదక్ జిల్లాలోని మంబాపూర్ పటేల్ చెరువు అలుగు నిండి ప్రవహిస్తోంది. అలుగు మీదుగా వెళ్లేందుకు ప్రయత్నించిన గుమ్మడిదల గ్రామానికి చెందిన సుధాకర్ (38) నీటిలో కొట్టుకుపోయాడు.

### సెప్టెంబరులో రికార్డు వర్షం

వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తర్వాత తొలిసారిగా సెప్టెంబర్ మొదటివారంలో వరుణుడు ఉగ్రరూపం చూపించాడు. సెప్టెంబరు మొదటి వారంలో ఐదు రోజుల్లోనే సాధారణంగా కంటే ఏకంగా 16 రెట్లు ఎక్కువ వర్షపాతం నమోదు కావడం గమనార్హం. ఇక, సోమవారంనాటి వర్షం రికార్డులనూ తిరగరాసింది. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకూ మొత్తం 24 గంటల్లో మియాపూర్‌లో 14.7 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీనిని సెప్టెంబరులో కురిసిన మూడో అత్యధిక వర్షపాతంగా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షంతో బస్తీ నుంచి అధునాతన ఆకాశ హర్మ్యాల ఐటీ కారిడార్ వరకూ నగరమంతా జల దిగ్బంధంలో చిక్కుకుంది. రహదారులు వరద నీటి కాలువలను తలపించాయి. బస్తీలు, కాలనీలు, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. లక్డీకపూల్ చౌరస్తాలో మోకాలి లోతు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, అమీర్‌పేట్, మలక్‌పేట్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, మాదాపూర్, హైటెక్ సిటీ, జేఎన్‌టీయూ, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద భారీగా వరద నిలిచింది. ఐదు కిలోమీటర్ల దూరానికి కూడా గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వచ్చింది. పలు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ సెల్లార్లలోకి నీరు చేరడంతో కార్లు పాడయ్యాయి. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరడంతో గోషామహల్‌లోని పలు బస్తీలవాసులను చుడిబజార్‌లోని పునరావాస కేంద్రానికి తరలించారు. భారీ వర్షం కారణంగా నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గంటలకొద్దీ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

### జిల్లాల్లోనూ దంచికొట్టిన వాన

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 4 నుంచి 11 సెంటీమీటర్ల వరకూ వర్షపాతం నమోదైంది. వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో పలు జిల్లాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు నిలిచింది. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో 17 హాస్టల్ భవనాల్లోని మొదటి అంతస్తులోకి వర్షపు నీరు చేరింది. ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్ల సాయంతో విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. నోటీసులు ఇచ్చినా యాజమాన్యాలు స్పందించడం లేదని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన హాస్టళ్లను సీజ్ చేస్తున్నామని గుండ్లపోచంపల్లి కమిషనర్ రాములు, చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### నేడూ భారీ వర్షాలు!

రాష్ట్రంలో బుధవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఐదారు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం కూడా చాలాచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# 10 లక్షల మందితో..కాంగ్రెస్ బహిరంగ సభ.. 17న పరేడ్ గ్రౌండ్‌లో

- మొదటి పేజి తరువాయి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సభ ద్వారా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ దేశానికే గొప్ప సందేశం ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఈ సభలో సోనియా ఐదు గ్యారెంటీలనూ ప్రకటిస్తారన్నారు. కాగా, పరేడ్ గ్రౌండ్‌లో సభ నిర్వహణకు అనుమతి కోసం ఈ నెల 2వ తేదీనే డిఫెన్స్ వారికి లేఖ రాశామని, కానీ.. అనుమతి ఇవ్వకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. పరేడ్ గ్రౌండ్‌లో అదే రోజు అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రకటించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వమే కుట్రదారుగా మారడం దారుణమన్నారు. ఎస్పీజీ భద్రత ఉన్న నేతలు వస్తున్నప్పుడు ప్రభుత్వం విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అయినా.. తాము రెండో ఆప్షన్‌గా ఎల్బీ స్టేడియంలో సభ నిర్వహణకు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు వెల్లడించారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కుట్ర చేసి అనుమతి ఇవ్వకున్నా కార్యక్రమాన్ని వాయిదా వేసేది లేదని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట అయినా సభ ఏర్పాటు చేసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేసుకుందామని కాంగ్రెస్ ముఖ్యనేతలతో రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో అందుకు సన్నాహకంగా మంగళవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత కార్యవర్గం సమావేశమైంది.

### రేపు మండల, జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు..

17న నిర్వహించే సభలో సోనియాగాంధీ ఇచ్చే ఐదు గ్యారెంటీలను ఈ నెల 18 నుంచి ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టనున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 119 మంది కీలక నేతలు పర్యటిస్తారని పేర్కొన్నారు. టీపీసీసీ విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి ఈ నెల 7తో ఏడాదికాలం పూర్తి కానున్న సందర్భంగా ఆరోజు మండల, జిల్లా కేంద్రాల్లో పాదయాత్రలు నిర్వహించి ఉత్సవాలు జరుపుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. విస్తృత సమావేశం అనంతరం ఆ వివరాలను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ మీడియాకు వివరించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని, వారిద్దరూ పాల్గొనే సభకు పరేడ్ గ్రౌండ్ ఇవ్వకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేయడం దారుణమని అన్నారు. అమిత్‌షా మీటింగ్ వరంగల్‌లో అని తొలుత ప్రకటించిన బీజేపీ.. కుట్రతో దానిని హైదరాబాద్‌కు షిఫ్ట్ చేసిందని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా హైదరాబాద్‌లోనే బహిరంగ సభ ఉంటుందని స్పష్టం చేశారు.

### నేడు గాంధీభవన్‌కు కేసీ వేణుగోపాల్

సీడబ్ల్యూసీ సమావేశాలు హైదరాబాద్‌లో జరగనున్న నేపథ్యంలో వాటికి సంబంధించి ఏర్పాట్లను సమీక్షించేందుకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. గాంధీభవన్‌లో పార్టీ ముఖ్యనేతలతో ఆయన సమావేశమవుతారు. టీపీసీసీ విస్తృత సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీడబ్ల్యూసీ సభ్యుడు దామోదర రాజనర్సింహ, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, జానారెడ్డి, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, అజారుద్దీన్, మధుయాష్కీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ ఓటర్ల నమోదుపై చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర సరిహద్దు జిల్లాల్లో ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్ల పేర్లను నమోదు చేయించేందుకు చేసే ప్రయత్నాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పార్టీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల ముఖ్య అ?ధికారి వికాసరాజ్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరింది.

## ఇండియాతో బీజేపీలో వణుకు

- మొదటి పేజి తరువాయి

దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి వ్యవహారాలను తెరపైకి తెస్తోందని ఆ పార్టీ నేతలు ధ్వజమెత్తారు. జీ20 విందు ఆహ్వానపత్రికను కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ట్విటర్ (ఎక్స్)లో పోస్ట్ చేయడంతో ఈ రగడ మొదలైంది. తొలుత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ దీనిపై స్పందించారు. "అంటే ఈ వార్త నిజమేనన్న మాట. రాష్ట్రపతి భవన్ సెప్టెంబరు 9నాటి జీ20 డిన్నర్ ఇన్విటేషన్‌ను ఎప్పటిలా 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' పేరుతో కాకుండా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరుతో పంపారు. ఇప్పడు రాజ్యాంగంలోని ఒకటో అధికరణాన్ని.. 'భారత్, అది ఇండియా, రాష్ట్రాల సమాహారం' అని చదువుకోవాలన్నమాట" అని జైరామ్ ట్వీట్ చేశారు. భారత్ (బీహెచ్ఏఆర్ఏటీ) అంటే.. బ్రింగ్ హార్మోనీ, అమిటీ, రీకన్సిలేషన్ అండ్ ట్రస్ట్ (సామరస్యాన్ని, మైత్రిని, సమన్వయాన్ని, నమ్మకాన్ని తేవడం) అని ఆయన పేర్కొన్నారు. 'ఇండియా' కూటమి నినాదమైన 'జుడేగా భారత్, జీతేగా ఇండియా'ను.. గతంలో ఇదే బీజేపీ 'ఇండియా షైనింగ్', డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, న్యూ ఇండియా అనే నినాదాలతో వచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "ప్రధాని మోదీ డబ్ల్యూఎండీ ఫ్యాక్టరీ (వెపన్ ఆఫ్ మాస్ డైవర్షన్.. అంటే ప్రజల దృష్టి మళ్లించే ఆయుధాల ఫ్యాక్టరీ)కి అధిపతి. పెరుగుతున్న ధరల నుంచి, నిరుద్యోగం, రైతుల సమస్యల నుంచి.. సరిహద్దుల్లో చైనాకు ఖరీదైన క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం నుంచి.. మోదానీ (మోదీంఅదానీ) మెగా కుంభకోణం నుంచి.. మణిపూర్‌లో జరుగుతున్న రాజ్యాంగ అతిక్రమణల నుంచి దృష్టి మళ్లించడం" అని ఆయన మండిపడ్డారు. ఇక.. 'ఇండియా' కూటమి అంటే భయంతోనే బీజేపీ ఈ చిల్లర రాజకీయాలు చేస్తోందని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దుయ్యబట్టారు. ఇండియాను 'భారత్'గా వ్యవహరించడంలో రాజ్యాంగపరమైన అభ్యంతరాలేవీ లేవన్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్.. 'ఇండియా' అనే పేరుకు అమూల్యమైన బ్రాండ్ వాల్యూ ఉందని, ఆ పేరును పూర్తిగా లేకుండా చేసే పిచ్చిపనిని బీజేపీ చేస్తుందని తాను అనుకోవట్లేదన్నారు.

### ఎవరూ మార్చలేరు

ఇండియాను ఇప్పుడింత హడావుడిగా భారత్ అని పిలవాల్సిన అవసరం ఏమొచ్చిందని టీఎంసీ అ?ధినేత్రి మమతా బెనర్జీ నిలదీశారు. "ఇండియా కూటమి తన పేరును 'భారత్'గా మార్చుకుంటే అప్పుడు బీజేపీ భారత్ అనే పేరును కూడా మార్చేస్తుందా?" అని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నిలదీశారు. పేరు మార్పును ఆయన దేశద్రోహంగా అభివర్ణించారు. మన జాతీయ గుర్తింపును ఇష్టం వచ్చినట్టు మార్చడానికి అదేమీ బీజేపీ వ్యక్తిగత ఆస్తి కాదని ఆప్ నేత రాఘవ్ చద్దా అన్నారు. "ఇండియాను మారుస్తామని హామీ ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు దేశం పేరును మారుస్తోంది" అని ఇండియా కూటమిలోని మరో కీలకనేత, తమిళనాడు సీఎం స్టాలిన్ ఎద్దేవా చేశారు. "దేశం పేరును మార్చే హక్కు ఎవరికీ లేదు" అని ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ ధ్వజమెత్తారు. బుధవారంనాడు ఇండియా కూటమి నేతలతో ఖర్గే నిర్వహించనున్న సమావేశంలో దీనిపై చర్చిస్తామన్నారు. భారతదేశాన్ని తన జాగీరుగా వ్యవహరించడానికి పార్లమెంటులో తనకున్న మెజారిటీని వాడుకుంటోందని పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ నిప్పులు చెరిగారు.

జీ20 విందు ఆహ్వానపత్రికలో 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పేర్కొనడం పట్ల బీజేపీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "మన భారత గణతంత్రం అమృతకాలం దిశగా వేగంగా, ధైర్యంగా అడుగులు వేస్తున్నందుకు తనకు ఆనందంగా గర్వంగా ఉందని అసోం సీఎం హిమంత విశ్వశర్మ వ్యాఖ్యానించారు. "భారత్ అనే పేరు రాజ్యాంగంలో ఉంది. మనదేశం ప్రపంచానికి వేలాది ఏళ్లపాటు ఇదే పేరుతో తెలుసు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పటికీ మన దేశం భారత్‌గానే ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. "మనదేశానికి ఇంగ్లిష్ పేరు ఎందుకు ఉండాలి? కాంగ్రెసకు దీంతో సమస్య ఏమిటి? ఇండియా అనే పదాన్ని బ్రిటిషర్లు వాడారు" అని హిమంత పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్ కూడా.. మన దేశం భారతేనని... దీంట్లో ఎలాంటి సందేహం అక్కర్లేదని స్పష్టం చేశారు. కాంగ్రెసకు ప్రతిదీ సమస్యేనన్నారు. ఇక.. విపక్షాలకు వందేమాతరంతో కూడా సమస్యలుంటాయని బీజేపీ జనరల్ సెక్రటరీ తరుణ్‌ఛుగ్ మండిపడ్డారు. "భారత్ అనే పదాన్ని తొలగించడానికి నూతన ఖిల్జీలు, నవీన మొఘల్ రాజులు వచ్చారు" అని ఛుగ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. వీహెచ్‌పీ కూడా.. ముర్మును 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్'గా వ్యవహరించడాన్ని స్వాగతించింది. 'ఇక మనం ఇండియా అనే పదాన్ని మరచిపోదాం' అని వీహెచ్‌పీ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ ట్వీట్ చేశారు. అధికారిక ఆహ్వానపత్రంలో ఇండియాను భారత్‌గా పేర్కొనడంపై దుమారం రేగుతున్న వేళ.. బాలీవుడ్ ప్రముఖ నటుడు అమితాభ్ బచ్చన్ 'భారత్ మాతాకీ జై' అని ట్వీట్ చేశారు. ఆయన ట్వీట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. బీజేపీ నేతల ప్రశంసలు..

## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి..

**హైదరాబాద్ :**యూఏఈ దిగ్గజ సంస్థ నాఫ్కో తెలం గాణలో రూ.700 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. అగ్నిమాపక సామగ్రి తయారీలో నాఫ్కో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. దుబాయ్‌లో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్‌తో కంపెనీ సీఈవో ఖాలిద్ అల్ ఖతిబ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. తెలంగాణలో తమ అగ్ని మాపక సామగ్రిని తయారు చేస్తామని, ఇందుకు రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ తెలిపింది. తెలంగాణ సహా భారత్ విస్తృతంగా అభివృద్ధి చెందుతోన్న నేపథ్యంలో అగ్నిమాపక సామగ్రి, అగ్నిమాపక సేవల అవసరం భవిష్యత్తులో భారీగా పెరుగుతుందనే విశ్వాసం తమకు ఉందని నాఫ్కో పేర్కొంది. తెలంగాణలో ఏర్పాటు చేయబోయే అగ్నిమాపక సామగ్రి తయారీ ప్లాంట్ భారత్ డిమాండ్‌కు సరిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అదే సమయంలో తెలంగాణలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి ఫైర్ సేఫ్టీ ట్రెయినింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలన్న కేటీఆర్ ప్రతిపాదనకు కంపెనీ అంగీకారం తెలిపింది. ఈ ట్రైనింగ్ అకాడమీ ద్వారా దాదాపు 100కు పైగా దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న తమ సంస్థ నైపుణ్యాన్ని, అగ్నిమాపక శిక్షణను తెలంగాణ కేంద్రంగా అందిస్తామని సంస్థ సీఈవో తెలిపారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల్లో సేవలు అందిస్తోన్న నాఫ్కో తెలంగాణలో ఇన్వెస్ట్ చేయనున్నట్లు కేటీఆర్ ట్వీట్ చేశారు.

## కేసీఆర్ ప్రభుత్వంలో రైతు ఆత్మహత్యలు పెరిగాయి

- మొదటి పేజి తరువాయి

కిసాన్ మోర్చా రాష్ట్ర రైతు సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి హాజరయ్యారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై బొంగులూర్ లో రైతు సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రైతులకు ఉచిత ఎరువులను ఇవ్వడంలో కేసీఆర్ పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు కిషన్ రెడ్డి. ఉచిత హామీలను ఇవ్వడం... ఆ తర్వాత వాటిని విస్మరించడం కేసీఆర్ కు బాగా అలవాటుగా మారిందన్నారు. గత 9 సంవత్సరాలుగా టీచర్ పోస్ట్ లను భర్తీ చేయలేదని, చివరికి ఎన్నికల ముందు మాత్రం ఉద్యోగ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రైతులకు కల్తీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. వ్యవసాయ ఉత్పతులకు కేంద్రం అందిస్తున్న సబ్సిడీలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. ధరణి పోర్టల్ కారణంగా లక్షలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కౌలు రైతులకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతు చట్టాలను వ్యతిరేకించాయని చెప్పారు కిషన్ రెడ్డి. నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎరువుల కోసం రోజుల తరబడి నిలబడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు దేశంలో అలాంటి పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ దోచుకుందని ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వలేని పరిస్థితికి తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ మొదటి ప్రభుత్వంలో మహిళ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన ప్రభుత్వం కేసీఆర్ దే అన్నారు. రిజర్వేషన్లు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.

TELTEL/2017/72695
శుభ తెలంగాణ
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
6 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in



# పల్లె పల్లెకు ఎమ్మెల్యే కార్యక్రమానికి వందలాదిగా కదిలిన ప్రజలు...!


- సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆత్మవిశ్వాసం...!
- ఊరూరా అభివృద్ధి... గడపగడపకు సంక్షేమం...!
- మరోసారి అవకాశం కోరిన సీనియర్ ఎమ్మెల్యే రెడ్యా...!



**శుభ తెలంగాణ :**డోర్నకల్ నియోజకవర్గంలో చిన్న గూడూరుమండలం లోని జయ్యారం, మేఘూతండా, మన్నెగూడెం, మంగోలి గూడెం గ్రామాల్లో పల్లె పల్లెకు ఎమ్మెల్యే కార్యక్రమం భాగంగా డోర్నకల్ శాసనసభ్యులు డీఎస్ రెడ్యానాయక్ పర్యటించారు ప్రతి గ్రామన ప్రజలు తెలంగాణ సంస్కృతి బతుకమ్మ బోనాలు ఆట పాటలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేశారు పల్లె పల్లెకు ఎమ్మెల్యే కార్యక్రమానికి జయ్యారం గ్రామం నుంచి చిన్న పెద్ద అందరూ వందలాదిగా గ్రామస్తులువచ్చారు ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ పద్మ వెంకటరెడ్డి ,చెన్నారెడ్డి లు చాలా రోజుల నుండి చిన్నగూడూరు నుండి జయ్యారం డొంక తారు రోడ్డు కావాలని అడుగుతు వచ్చారు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి తో మాట్లాడి 4 కోట్లా రూపాయలతో తారు రోడ్డు మంజూరు చేయించ్చానని ప్రకటించారు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసే ప్రజల్లో ఓట్లు అడుగుతామని ఎక్కడ చూసినా మేము చేసిన అభివృద్ధిని ఓటు అడిగే హక్కు మాకే ఉందని అన్నారు. ఏ ఊరు ఏ వాడ ఏ గడప చూసిన కెసిఆర్ సంక్షేమ పథకాలేనని ప్రతిపక్షాలకు ఓటు అడిగి హక్కులేదని అన్నారు. ఇదే నా చివరి పోటీ అని ఈ ఒక్కసారి నన్ను ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత మంచిగా నిర్వహించిన కారకులు యువ నాయకులు చెన్నారెడ్డిని రెడ్యానాయక్ అభినందించారు. ఎంపీపీ పద్మా వెంకట్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులు సర్పంచ్ డ్యాన్సులతో హొరెత్తించారు. డ్యాన్సులతో యాత్ర ముగిసింది. ఈ సభ సక్సెస్ పట్ల గ్రామస్తులు పార్టీ శ్రేణులు చప్పట్లు కొట్టి ముగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.ఎస్ రాంసింగ్, జడ్పిటిసి సునీత మురలీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కో ఆప్షన్ నెంబర్ మిర్జా మోసిన్ బెగ్, సర్పంచ్ రాధా ముత్తయ్య, యూత్ అధ్యక్షులు దుండి మురళి, సోషల్ మీడియా ఇంచార్జ్ బాదావత్ సురేష్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసీలు, అధికారులు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజ
- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్



**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మొత్తంలో పథకాలన్నీ మహిళలకే అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానిక 18 వార్డు సుందరయ్య నగర్ లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తో కలసి సూర్యాపేట మండలం 95, చివ్వేంల మండలం కు 2 మొత్తం 97 మంది లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఒక విజన్ తో పనిచేస్తుందని, ప్రభుత్వం అందించే పథకాలు దాదాపు అన్ని మహిళా పథకాలేనని అన్నారు. సుందరయ్య నగర్ లో రోడ్లు, సైడ్ కాలువలు, త్రాగునీరు మరెన్నో పథకాలు చేపట్టి మౌలిక వసతులు కల్పించామని అన్నారు. పట్టాల ద్వారా లబ్ధిదారులకు శాశ్వత హక్కు కల్పించామని అన్నారు. రెండో విడతలో మరో 40 మందికి పట్టాలు అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. గత పాలకుల వలన పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వారి పాలనలో పేదలకు ఇచ్చిన ఇండ్లకు బ్యాంకు బకాయి రూ. 4 వేల కోట్లు ప్రభుత్వమే చెల్లించి పేదలు చెల్లించే రుణాలకు విముక్తి కల్పించామని ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పెన్నిదని అన్నారు. లబ్ధిదారులు అందుకున్న పట్టాలకు ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు కల్పిస్తామని ఇకపై బ్యాంక్ రుణాలు కూడా పొందవచ్చని తెలుపుతూ 20 సంవత్సరాల చిరకాల పేదల స్వప్నాన్ని నిజం చేసాని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలో మొదటి స్థానంలో నిలుస్తుందని కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, పథకాలు దేశంలో ఎక్కడకూడా లేవని కేసీఆర్ కిట్ అలాగే యస్.సి, ఎస్టీ, మైనారిటీ బాలికల గురుకుల ద్వారా నాణ్యమైన విద్యను కార్పోరేట్ స్థాయిలో అందిస్తున్నని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు అనంతరం మహిళ లబ్ధిదారులకు జి.ఓ నెం.58 ప్రకారం ఇంటి పట్టాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్ కుమార్, ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, తహశీల్దార్లు శ్యాం సుందర్ రెడ్డి, రంగా రావు, వార్డు కౌన్సిలర్ కమలా చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన ,పారవోత్సవ చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్

**శుభ తెలంగాణ :**చిన్నగూడూరు మండలం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. జయ్యారం, మన్నెగూడెం, మంగోలి గూడెం, గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్స, శంకుస్థాపనలు చేసిన శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్. ప్రతి గ్రామ గ్రామాన డిజె సప్పట్లు,ఆటపాటలు, కోలాటాలతో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు మహిళలు గ్రామ ప్రజలు భారీగా స్వాగతం పలికారు. పలు గ్రామాల్లో సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్. అనంతరం పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ప్రభుత్వ దేహమని, మన రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని ఎమ్మెల్యే రెడ్యా అన్నారు.ప్రతి గ్రామానికి,తండాలకు గృహలక్ష్మి పథకం కింద నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు , ప్రతి గ్రామాల్లో అభివృద్ధి కొరకు సిసి రోడ్లను నిర్మిస్తామని, ప్రతి గ్రామానికి దళిత బంధు, బీసీ బందు ఇస్తున్నామని శాసనసభ్యుడు రెడ్యా నాయక్ సభ ముఖంగా తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగపతి రావు, జెడ్పిటిసి మూల సునీత మురళీధర్ రెడ్డి, మండల యువ నాయకులు చెన్న రెడ్డి,
సర్పంచ్ రాధా మూతయ్య , సర్పంచ్ రమణ, సర్పంచ్ నవీన్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ కోసం త్యాగం చేసిన ఉద్యమకారులు ప్రభుత్వానికి గుర్తులేరా




**వలిగొండ శుభ తెలంగాణ :**అనేక త్యాగాలతో బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో నేటి వరకు ఉద్యమకారులను గుర్తించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అనేక మంది ఉద్యమకారులు చనిపోయారని అనేకమంది ఆర్థిక కంగా నష్టపోయి కోలుకోలేని స్థితిలో ఉద్యమకారులు ఉన్నారని ఆనాటి ఉద్యమ నాయకుడే ఈనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకాలను గుర్తించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారో చెప్పాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఝార?ండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారులను గౌరవ వేతనం ఇస్తున్నదని మరి మన ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికే ఉద్యమకారులు ఆగ్రహంగా ఉండడం ఉద్యమకారులను చిన్నచూపు చూడడం పట్టించుకోకపోవడం ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేయడం ప్రభుత్వానికి తగదని ఇలా అయితే రానున్న రోజుల్లో ప్రభుత్వానికి కష్ట కాలమే అని రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం దించడం కూడా కష్టమేమి కాదని ఆయన అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు 25వేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని 400 గజాల ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ దళిత బంధు బీసీ రుణాల లాంటి వాటిలో కోట కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**శుభ తెలంగాణ :**భువనగిరి మండల పరిధిలోని దివ్య బాల విద్యాలయంలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అంతకుముందు దివ్య బాల విద్యాలయ ఫౌండేషన్ చైర్మన్ కాటంరాజు కరస్పాండెంట్ చిన్నప్ప ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితానికి వెలుగును ప్రసాదించి అజ్ఞానాన్ని తొలగించేది ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు విద్యార్థులు గురువులను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో అందరూ ఉత్తీర్ణులు కావాలని కోరారు విద్యార్థినీ విద్యార్థులు ప్రిన్సిపాల్ డైరెక్టర్ విద్యాశాఖ మంత్రిగా డీఈవో గా స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నరేష్ ప్రభాకర్ శ్రీను కుమార్ శౌరి సుందరి మోక్ష విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పలుకాలనీలు సంక్షేమ సంఘాల వాసులచే ఆత్మీయ సమావేశం..

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి చైతన్యపురి డివిజన్ లోని విద్యుత్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు పలు కాలనీలు సంక్షేమ సంఘాల వాసులచే జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ స్థలంలో టీమ్స్ హాస్పిటల్ రావడం మనకు ఒక పెద్ద వరమన్నారు. ప్రభాత్ నగర్ కాలనీ నందు పండ్ల వ్యాపారం చేసే వారి వల్ల చుట్టుపక్కల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారిని అక్కడి నుంచి తరలించడం జరిగిందని తెలిపారు. దీనివల్ల చుట్టుపక్కల కాలనీవాసులకు ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి లభించిందని గుర్తు చేశారు. గతంలో సీసీ కెమెరాల కోసం వినతిపత్రం ఇచ్చిన వారందరికి తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు. డ్రైన్స్ సమస్యల పరిష్కారం కోసం బాక్స్ డ్రైన్స్ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే వృథాగా ఉన్న పార్కులను అభివృద్ధి చేసి అందులో బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. వందల కోట్ల రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, శివప్రకాశ్, శరత్ చంద్ర, లక్ష్మీ నారాయణ, జ్యోతి, శేషా కుమారి, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి పాడి గేదలు మృతి.




**శుభ తెలంగాణ :**రెంట్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది. బోడ.యాకయ్య కు చెందిన రెండు పాడి గేదలు మేతమేయడానికి బస్టాండ్ ఆవరణలో మేస్తుండగా బస్టాండ్ ఆవరణలో కరెంటు షాక్ తగిలి మృతి చెందాయి. వాటి విలువ సుమారు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. గ్రామస్తులందరూ ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# బీసీల సింహగర్జన సభని విజయవంతం చేయండి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్
- కాగజనగర్ మండల కేంద్రం లో పోస్టర్లు ఆవిష్కరణ




**శుభ తెలంగాణ :** కొమురం భీం జిల్లా// ఈనెల 10 న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో జరిగే బీసీ ల సింహగర్జన సభని విజయవంతం చేయలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ అన్నారు. కాగజనగర్ మండల కేంద్రలో సింహ గర్జన పోస్టర్లని బీసీ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 సీట్లు కేటాయించి సీఎం సిటు బీసీ లకే ఇవ్వాలని సామజిక న్యాయం కులాలకు రాజ్యాధికారం దక్కాలనే నినాదంతో ఈ సభ జరుగుతుంది. ఈ సభలో బీసీ ల స్థితిగతుల రాజకీయ భవిష్యత్తు గురించి చర్చిస్తారని కావున ప్రతి బీసీ బిడ్డ ఈ సభకి తప్పకుండ హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్, మాలి సంఘం జిల్లా అధ్యక్షులు నాగోషే శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు డాక్టర్ గజ్జల లక్ష్మణ్ , రైతు సంఘం అధ్యక్షులు మారుతీ, బీసీ సంక్షేమ సంఘం కాగజనగర్ డివిజన్ అధ్యక్షులు పుల్గం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన అంగన్వాడి టీచర్ లు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలోని ఎమ్మార్వో రామ్మోహన్రావుకు అంగన్వాడి టీచర్లు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గౌరవ వేతనం నెలకు కనీస 26,000 పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇప్పటికీ ఈ ప్రధానమైన సమస్యపై కమిషనర్ కు సిడిపిఓ కు కలెక్టర్కు పలుమార్లు వినతి పత్రం సమర్పించిన మా సమస్యను పట్టించుకోలేదని మేము సెప్టెంబర్ 11న సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కే రాధ, సుజాత, అనురాధ, సుమలత, జగదీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
6 సెప్టెంబర్ 2023
www.subhatelangana.in


# భయమెరుగని జర్నలిస్ట్ గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం.

- యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య.
- మాదిగ జర్నలిస్టు ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మహేష్



**శుభ తెలంగాణ :**తన జీవితమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అక్షరం అనే ఆయుధంతో పోరాడిన వీర వనిత జర్నలిస్ట్ గౌరీ లంకేష్ అని, గౌరీ లంకేష్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం అత్యంత ఉన్నత స్థాయి జర్నలిస్ట్ గౌరీ లంకేష్ 6వ వర్థంతి సందర్భంగా స్థానిక డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద గౌరీ లంకేశ్ చిత్రపటానికి తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మితవాద హిందూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా కథనాలు రాసినందుకు, మహిళల హక్కుల కోసం ప్రచారం చేసినందుకు మరియు కుల కుల ఆధారిత వివక్షను వ్యతిరేకిరించినందుకు గాని గౌరీ లంకేష్ కు అన్నా పోలిట్ కొవ్ స్కాయ అవార్డు అందుకున్న గొప్ప జర్నలిస్టు గౌరీ లంకేష్ అని కొనియాడారు. మితవాద హిందూ తీవ్రవాదానికి వ్యతిరేకంగా తన పత్రికలో కథనం రాసినందుకు గాను కక్షగట్టిన ముష్కరుల చేతిలో సెప్టెంబర్ ఐదు 2017 న బెంగళూరులోని తన స్వగృహం లో హత్య చేయబడ్డారని తెలిపారు. తలు ఒంటరి మహిళ అయినా ఎవరికి భయపడకుండా స్వార్థ రాజకీయాలకు లొంగకుండా నిజాయితీగా నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అహర్నిశలు కృషి చేసిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో మహిళలందరూ గౌరీ లంకేష్ ను ఆదర్శంగా తీసుకొని పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. నేటి యువ జర్నలిస్టులు గౌరీ లంకేష్ ను ఆదర్శంగా తీసుకొని రాజకీయ పార్టీలకు లొంగకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వికాస్ అయిన వార్తలు రాస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు అంకం సురేష్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, ఎండీ అమీర్, వెల్తూరి పూర్ణచందర్, దుర్సోజు వీరాంజనేయులు, రెడ్డబోయిన దిలీప్, రాయిశెట్టి ఉపేందర్, బాణాల బిక్షపతి, బూరుగు శ్రీకాంత్, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, మహంకాళి శ్రీనివాస్, గంగారపు మధు, పి శేఖర్, కే రమేష్, కిషన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీ ఓ



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం మద్దెలలో చెరువు గ్రామపంచాయతీలను పిట్ల మండలం పంచాయతీ అధికారి బ్రహ్మం సందర్శించారు సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులన్నీ ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని మరియు ఇంటి అధ్యక్షులు వసూలు చేయాలని గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు మరియు ఇంటి దగ్గర కుళాయిలలో బ్లీచింగ్ పౌడర్ వేస్తూ కులాయి పైన మూత పెట్టి ఉంచాలని ఇంటి చుట్టూ పక్కల చెత్తాచెదరం వేయకుండా చెత్త ట్రాక్టర్లు వేయాలని డ్రైనేజీలు పంచాయతీ సిబ్బంది చేత వెంట వెంటనే తీస్తూ బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేస్తూ దోమలు క్లోరైజేషన్ చేస్తూ లైమ్ పౌడర్ చెల్లించాలని పరిశుభ్రతకు పాటుపడాలని సిజరింగ్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని మరియు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకునే విధంగా చూడాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు గౌరారం సర్పంచ్ అనసూయ శంకర్ సెక్రెటరీ భారతి మరియు మద్దెల చెరువు పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

## యాకయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(ఆడి బడి) ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.



**శుభ తెలంగాణ :** జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార మహోత్సవంలో తొర్రూరు ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య జిల్లా కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, డీఈవో రామారావుల సమక్షంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.
ఆయనను శాలువాతో సత్కరించి పురస్కారాన్ని ప్రధానం చేశారు.
ఆయన ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా తుని మండలం ఎస్వీ నగర్ ప్రాథమిక పాఠశాలలో, తొర్రూరు మండలం నాంచారి మదూరు జయంతి కాలనీ పాఠశాల, ఈదులకుంట పాఠశాల, తొర్రూరు ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పనిచేసే క్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. తుని మండలంలో ఉత్తమ జీ ఆర్ పీ గా గుర్తింపునొందారు. తొర్రూరు లో ఇన్ ఫిక్స్ సంస్థ యాకయ్యను ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి పురస్కారాన్ని అందించింది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన ఉత్తమ ఉపాధ్యాయునిగా గౌరవం పొందారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గుంటుక యాకయ్య తెలిపారు.

## ఉపాధ్యాయ దినోత్సవం రోజున సన్మానం పొందిన ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**శుభ తెలంగాణ :**దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్లో వాసవి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చల్వది సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తున్న 30 మందికి పైగా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవా లంటే ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలతో పాటుగా క్రమశిక్షణను అలవర్చుకొని తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదం డ్రులకు తమ గ్రామాలకు మంచి పేరు తెచ్చుకోవాలని ఉపాధ్యా యులు మార్గ నిర్దేశకులని విద్యను బోధించే గురువు దైవంతో సమానంగా భావిస్తూ మంచి బుద్ధులు నేర్చుకొని సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వి రావు మాట్లాడుతూ సమాజ సేవలో పాల్గొంటూ తమ బాధ్యతలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు, గోశాల అధ్యక్షులు పెరుమాల్ల చక్రపాణి, ప్రధానోపాధ్యాయులు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్ రావు, సీనియర్ ఉపాధ్యాయులు ఎం రవి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సి హెచ్ స్వామి, స్టాఫ్ సెక్రటరీ సోమయ్య,వినోద్ రెడి, కే రాణి మరియు స్టాఫ్ బృందం పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకం



**శుభ తెలంగాణ :**సమాజ పురోగతిలో గురువుల పాత్ర కీలకమని మైనార్టీ గురుకులాల ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తనుగుల అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి. వనజ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ప్రస్తుతం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ....
తల్లిదండ్రులు జన్మనిస్తే.. భవిష్యత్తును ఇచ్చేది గురువేనని తెలిపారు.
విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత, రూప, కరుణ, మేరీ, సౌమ్య, రుబీనా, ఫాతిమా, ఉమా, స్వప్న, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీ నుంచి రైతులకు నష్టపరిహారం



56 మంది రైతులకు న్యాయం

**శుభ తెలంగాణ :** నకిలీ ఆడ మగ వరి విత్తనాలు అంటగట్టిన కంపెనీ నుంచి వినియోగదారుల సమాచార కేంద్రం చొరవతో రైతులకు నష్టపరిహారం దక్కింది. వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధిత రైతులకు కంపెనీ ప్రతినిధి రాజు నుంచి పరిహారం అందజేశారు.

నర్సింహులపేట మండలం పిచ్చిరాం తండా కు చెందిన భూక్య శంకర్, భూక్య రాజులు బేర్ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి రబీ సీజన్ లో ఆడ, మగ వరి విత్తనాలు కొనుగోలు చేసారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 12 నుంచి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని నమ్మించారు. ఐదున్నర ఎకరాల్లో నాటు వేశారు. సాగు కోసం ఎకరానా రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన దానికి విరుద్ధంగా ఎకరానా 3 నుంచి 4 క్వింటాలు మాత్రమే దిగుబడి వచ్చింది. 5 ఎకరాలకు సుమారు 70 క్వింటాలు రావలసిన దిగుబడి కేవలం 20 క్వింటాలు మాత్రమే రావడంతో మోసపోయిన బాధిత రైతులు వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి సుధాకర్ ను ఆశ్రయించారు.
నాసిరకం విత్తనాలు అంటగట్టిన కంపెనీకి సుధాకర్ నోటీసు పంపించాడు. దీంతో స్పందించిన కంపెనీ ప్రతినిధులు ఎకరాన రూ. 40 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. నరసింహుల పేట మండలంలో మొత్తం 56 మంది రైతులకు బేర్ కంపెనీ నుంచి పరిహారం అందిందని సుధాకర్ తెలిపారు.
దాంతోపాటు మరో కేసులో భవ్యశ్రీ చిట్ ఫండ్ నుంచి నెల్లికుదురు మండలానికి చెందిన మోహన్ రావుకు చిట్ ఫండ్ కంపెనీ నుంచి రూ. 13.50 లక్షల పరిహారం అందింది.

## ఉత్తమ ఉపాధ్యాయుడి గా అవార్డు అందుకున్న కాసాని మురళి,



**శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ కేంద్రము లోని మంగళవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్రం కంతాయ పాలెం గ్రామానికి చెందిన కాసాని మురళికి ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదు గా ఎంఎల్ఏ నన్నపనేని నరేందర్,జిల్లా కలెక్టర్ డి.ఓ, చేతుల మీదు గా ఈరోజు వరంగల్ జిల్లా ఉర్సు గుట్టలో ఆకు తోట కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఈ అవార్డు ను అందుకున్నారు,కాసాని మురళి నర్సంపేట లో సెయింట్ మేరీ స్కూల్లో గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యార్థుల కు పాఠాలు చెబుతున్నారు.వారి సబ్జెక్టు లో వంద శాతం మార్క్స్ రావడం విశేషము,మ్యాథమెటిక్స్ లో ఎలాంటి సమస్యలైన సులువు గా వాటికి పరిష్కారం మార్గం పెట్టడం లో అనుభవం కలిగిన వ్యక్తి,ఈ రోజు విద్యార్థుల కు చేసిన సేవల ను గుర్తించి ఈ అవార్డు రావడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భం గా కాసాని మురళి మాట్లాడుతూ.,నాకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు రావడం ఎంతో సంతోషకరం గా ఉందని దానికి సహకరించిన కళాశాల యాజమాన్యానికి నా తల్లిదండ్రుల కు,విద్యార్థినీ, విద్యార్థుల కు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు.

## ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది సర్పంచ్ రమేష్ సెక్రెటరీ లెనిన్





**శుభ తెలంగాణ :**
ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది అని కొమ్మనపల్లి సర్పంచ్ రమేష్ సెక్రటరీ లెనిన్ అన్నారు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొమ్మనపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాడియా రమేష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లెనిన్ ఉప సర్పంచ్ మంగ్యా నాయక్ కారోబార్ బికు యువ నాయకుడు భూక్య శ్రీధర్ పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపల్లి యాకయ్య గారు గత ఎనిమిది సంవత్సరాలుగా పాఠశాల పాఠశాలకు చేసిన సేవలను గుర్తు చేసుకుని ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి యాకయ్య గారిని పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య గారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి భారత ప్రథమ పౌరుడు రాష్ట్రపతిగా ఎదిగినటువంటి వ్యక్తి యొక్క అడుగుజాడల్లో నేటి ఉపాధ్యాయ లోకమంతా నడవాలని మంచి సమాజాన్ని తయారు చేసే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు
విద్యార్థిని విద్యార్థులు పూలమాలతో శాలువాతో యాకయ్య గారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆయా గమ్మి వర్కర్ పాడ్యా జ్యోతి పాల్గొన్నారు

# భీమా చేయండి.. ధీమాగా ఉండండి.

- తొర్రూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నరసింహ రాములు.
- గురుపూజోత్సవం సందర్భంగా ఎల్ఐసి డిఓ కు సన్మానం.



**శుభ తెలంగాణ :**ఎల్ఐసి బీమా చేసి దీమా గా ఉండాలని తొర్రూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నరసింహ రాములు అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని భారతీయ జీవిత సంస్థ (ఎల్ఐసి) కార్యాలయంలో మంగళవారం బ్రాంచ్ మేనేజర్ హెచ్ నరసింహ రాములు ఆధ్వర్యంలో గురుపూజా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ఐసి వికాసాధికారి (డివో) శంకర్ నాయక్ ను పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మేనేజర్ నరసింహ రాములు మాట్లాడుతూ ఉన్న ఊరును, కన్న తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడు మర్చిపోకూడదని అన్నారు. గురువులు తన శక్తి నంతా దార పోసి జ్ఞానమనే వెలుగుతో మనలో ఉన్న అంధకారాన్ని పారద్రోలి ప్రపంచాన్ని శాసించే శక్తిలా వ్యక్తిని తయారు చేస్తారని కొనియాడారు.గురువు లేని ప్రపంచం ఊహించడ%శీ% కష్టమని అన్నారు. భూమిపై ఉన్న వ్యక్తిని ఆకాశంలోని అంతులేని రహస్యాలను ఛేదించి సృష్టికి ప్రతి సృష్టి చేసేలా జ్ఞానాన్ని అందించి ప్రపంచాన్నే తన కొనగోటిపై ఆవిష్కృతం చేసే వ్యక్తులను(శక్తులను) తయారు చేసే ఘనత ఒక గురువుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుధాకర్,పరుషరాములు,ఏజెంట్లు దాసరి యాకన్న, మహిపాల్ రెడ్డి, బాణాల బిక్షపతి, రాజ్ కుమార్, యెల్ల గౌడ్, ఉప్పలయ్య, స్వాతి, కృష్ణమూర్తి, యాకూబ్ పాషా, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం..



**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ బోయవాడ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది డి .శరణ్య , నవనీత, రమేష్ గార్లను శాలువా, పూలమాలలతో ప్రధానోపాధ్యాయులు సి నారాయణ ఘనంగా సన్మానించడం జరిగిందిలి తదనంతరం విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమకోసం తమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసిన కృషి మరువలేనిది అంటూ విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా తెలియజేయడం జరిగింది విద్యార్థులు చేసే రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను అటు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి ఇట్టి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా పాల్గొని అభినందనలు తెలపడం జరిగింది

# యాచారం ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశ వర్కర్ల ధర్నా

- ఆసుపత్రి డాక్టర్ రాజ్యలక్ష్మి కి వినతిపత్రం అందజేత
- పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్
- సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్




**శుభ తెలంగాణ :**ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, సిఐటియు మండల కార్యదర్శి ఎస్ చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాచారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించి అనంతరం డాక్టర్ రాజ్యలక్ష్మి కి మెమోరాండం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టి బి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వరూప ,శోభారాణి, పద్మ ,లలిత ,స్వాతి, నాగమణి ,లక్ష్మమ్మ ,జంగమ్మ, మమత, బాలమ్మ ,సువర్ణ ,నరసమ్మ ,సుశీల, పద్మ ,బుజ్జి ,సువర్ణ ,యాదమ్మ, గౌస్య, అలివేలు ,రమాదేవి,మంజుల, సరూప ,లలిత, గోవిందమ్మ ,బేగం ,ప్రమీల ,వైదేవి ,బాలమని శోభారాణి ,గిరిజ ,సువర్ణ ,రాణి ,యాదమ్మ, సైదమ్మ ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రాష్ట్ర ఎన్నికల నియమావళి, భద్రత చర్యల గూర్చి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

## జిల్లా ఎస్పీ సురేష్ కుమార్




**శుభ తెలంగాణ :**కొమురం భీం జిల్లా // రాబోయే రోజుల్లో రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులకు ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, చేపట్టవలసిన చర్యలపై జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలో రెండు నియోజకవర్గాలైన ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గాలకు డిఎస్పీలు ఇన్చార్జిలుగా ఉండి బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది.

ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం బందోబస్తు తయారు చేసుకోవాలని కోరారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ ఇంచార్జ్ (రెవెన్యూ శాఖ) మధుకర్, ఆసిఫాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ , కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్ , డి.సి.ఆర్.బి డీఎస్పీ రమేశ్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లాలోని సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు ,ఎలక్షన్ సెల్ టీమ్, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్**



**శుభ తెలంగాణ :** తిరుమలగిరి పట్టణంలో ని ఎమ్మెల్యే నివాసంలో పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,
తుంగతుర్తి నియోజకవర్గంలో మంజూరైన నూతన పంచాయతీ భవనాలు, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు, కమ్యూనిటీ హాల్ భవనలు , సీసీ – బిటి రోడ్లు మరియు గ్రామాల్లో మంజూరై పూర్తి కావలసిన పలు అభివృద్ధి పనుల వివరాలు డిఈ, ఎఈ లను అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్.ఈ సమావేశంలో డిఈఈ లు పి.ప్రభాకర్, ఐ.హేమంత్ కుమార్, జి.కొండయ్య, టి.విష్ణు వర్ధన్ రావు, ఎ ఈఈ లు కే.శ్రీనివాస్, పి.రవి కుమార్, కే.లావణ్య, టి.శ్రీనివాస్, రాంబాబు, ప్రభు కిరణ్, ఎస్.అశోక్ తదితరులు.

# వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ఎంకెఆర్ ఫౌండేషన్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తువెంకటరమణగారెడ్డి
- టెట్, డియస్సీ అభ్యర్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ



**శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉచిత శిక్షణా శిబిరాల ద్వారా ఎంకెఆర్ ఫౌండేషన్ వేలాది కుటుంబాలలో వెలుగులు నింపుతున్నదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. టెట్, డియస్సీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న ఎంకెఆర్ ఫౌండేషన్ అభ్యర్థులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తయారుచేయించిన స్టడీమెటీరియల్ ఆయన శిక్షణ అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన నిరుద్యగ యువతకు అండగా నిలబడాలనే ఆశయంతో ఎమ్మెల్యే మంచిరెడ్డి స్థాపించిన ఎం కె ఆర్ ఫౌండేషన్ ఉద్యోగ సాధనా కేంద్రంగా తయారయ్యిందని అన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలుగా ఫౌండేషన్ ద్వారా 4984 మందికి ఎమ్మెల్యే ఉచిత శిక్షా నిప్పించగా 1094 మంది యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాదించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్నే చేపట్టిన ప్రభుత్వ ఉద్యో గాల సాధన మహాయజ్ఞంలో వేలిది కుటుంబాలు ఉన్నత స్థితికి చేరగలుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే తన స్వంత నిధులతో ఈ ఉచిత శిక్షణా శిబిరాలను నిర్వహిస్తూ ఇతర నియోజకవర్గలలో కూడా ఇటువంటి సేవలందేవిదంగా బాటలు వేయగలిగారని వివరించారు. ఎంకెఆర్ ఫౌండేషన్ కార్యదర్శి జెర్కోని రాజు,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి,బిఆర్ఎస్ కార్యదర్శి రాజ్ కుమార్ ,అద్యాపకుడు నాగేశ్వరారావు, ఫౌండేషన్ సభ్యులు కరుణాకర్, శ్రవణ్, నాని, బైపాల్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి నాభిశిల ప్రతిష్ట, పోత లింగన్న మహోత్సవ బోనాలు

- పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి

**శుభ తెలంగాణ :**పెద్ద అంబర్ పేట్ గ్రామంలో బొడ్రాయి నాభిశిల ప్రతిష్ట, పోత లింగన్నల స్వామివారు విగ్రహాల పునఃప్రతిష్టాపన మహోత్సవం బోనాలు మంగళవారం ఘనంగా జరిగాయి. బొడ్రాయి ప్రతిష్ట బోనాల సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించుకున్నారు.

బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఇతర గ్రామాల నుంచి వచ్చిన బంధువులతో ఊరంతా సందడిగా మారింది. మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. దండెం రాంరెడ్డి గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువతీ, యువకులు, మహిళలు ఉత్సాహంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం మిగతా గడపల నుంచి ఆడపడుచులు నిష్టతో నైవేద్యాన్ని వండి ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలో భాజాభజంత్రీలతో ర్యాలీగా బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. బొడ్రాయి చుట్టూ ప్రదక్షి ణలు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.





# ప్రధానోపాధ్యాయునికి శాలువాతో సత్కారం.



**శుభ తెలంగాణ :** మంగళవారం అపరాజు పల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకొని విద్యార్థులందరూ కలిసికట్టుగా ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులైన భీముడు కు శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ ను అందజేశారు. విద్యార్థులకు కావాల్సిన చదువుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించడానికి విద్యార్థులతో మమేకమై వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని లయన్స్ క్లబ్ వారు గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఆ పాఠశాలకు కావలసిన వసతులు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించడం ఒక భీముడికి సాధ్యమని లైన్స్ క్లబ్ వారు గొప్పగా చెప్పుకున్నారు.కార్యక్రమములో కాళీనాథ్ , ప్రసాద్, గ్రామ సర్పంచ్ విజయశ్రీ ,ఎంపిటిసి గీత అమరేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు ప్రవీణ్ ,సుల్తానా, రాము, రవి, చాంద్ పాషా, అనిల్ మహేందర్ లు పాల్గొన్నారు.

# మాల్ లో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**శుభ తెలంగాణ :**యాచారం మండలం మాల్ గ్రామం లో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగిర్ అమ్మ వారికి మారు బోనం సమర్పించారు.ఈ యొక్క బోనాల వేడుకలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగీర్ మాట్లాడుతూ పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని,వర్షాలు బాగా కురవాలని,రైతులు పండించే పంటలలో అధిక దిగుబడి రావాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ ఉక్కుల అశోక్,డాక్టర్ చిన్నోల రవి,చిన్నోల శ్రీశైలం,చిన్నోల శ్రీకాంత్,దేరంగుల గణేష్,దేరంగుల జంగయ్య,కల్లూరి గోపి,గుడుగుంట్ల వెంకటేష్ గ్రామ యువకులు పెద్దలు తధితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిక్సూచి 'ఉపాధ్యాయుడు'

**విద్యావంతుల తయారీలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది**

**విద్యారంగంలో పెను మార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ దే**

**దేశంలో విద్యారంగ ప్రక్షాళన కేసీఆర్ తోనే సాధ్యం**

**రోల్‌మోడల్‌గా తెలంగాణ గురుకులాలు**

**భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి**

**విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండంలో ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు.**

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు అధ్యక్షత ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమమునకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్య నేర్పే గురువులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన (203) మంది ఉపాధ్యాయులను సన్మానించారు. రంగారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎంతో మంది ఉపాధ్యాయులు అనేక గొప్ప గొప్ప పదవులను అధిరోహించిన వారు ఉన్నారని, అందులో సర్వేపల్లి రాధాకృష్ణ ముఖ్యులని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలకు ఓర్చుకుని చదివి, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించి సేవ చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. స్వార్థాన్ని విడిచి అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, భవిష్యత్తును ఇచ్చేది గురువేనని పేర్కొన్నారు. పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయులు గురుతర భాధ్యతను నిర్వహిస్తున్నారని మంత్రి అన్నారు. కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు దూరదర్శన్ ద్వారా విద్యను బోధించారని, తొలిమెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సులభంగా విద్యను బోధన చేయడం వల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతైనా ఉందని తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో 12 రకాల మౌలిక సదుపాయాలు, మరమ్మతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడం జరిగింది అని తెలిపారు. డ్యూయల్ డెస్క్ బెంచ్ లు, గ్రీన్ బోర్డులు, విద్యుదీకరణ, టాయిలెట్స్ నిర్మాణం, కిచెన్ గదుల నిర్మాణం, తాగునీటి ట్యాంకుల నిర్మాణం వంటి సదుపాయాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, వారి ప్రయత్నాల ద్వారా అజ్ఞానం నీడను తొలగించి, పండిత సమాజాన్ని నిర్మించడంలో వారు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పుతూ, రేపటి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు నిర్వర్తిస్తున్నారని మంత్రి అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణను, జ్ఞానాన్ని పెంపొందించి, లక్ష్యంపట్ల వారికి స్పష్టమైన అవగాహనను కలిగించి,వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు."మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ" అనే సూక్తి తల్లిదండ్రులు తర్వాత గురువుకున్న ప్రాధాన్యతను తెలియ చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని అన్నారు.సర్వేపల్లి బాటలోనే విద్యారంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా పెను మార్పులు చేపట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకే దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాల పేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో సిఎం కేసీఆర్ నెలకొల్పిన గురుకులాలు అద్భుత ఫలితాలు సాధిస్తూ దేశానికే రోల్ మోడల్ గా నిలిచాయని అన్నారు. వాటికి వస్తున్న బారీ స్పందనే దీనికి నిదర్శనం అన్నారు. దీంతో గురుకులాలను యేటా పెంచుతూ పోతున్నారన్నారు. ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర సర్కారు రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తున్నదన్నారు. విద్యారంగంలో కేసీఆర్ తెచ్చిన గురుకులాలు కొత్త చరిత్రకు నాంది పలికాయన్నారు. ప్రైవేట్ బాట వీడి గురుకులాల్లో చాలా మంది విద్యార్థులు చేరుతున్నారంటే, వీటిని ఏ స్థాయిలో అభివృద్ధి పర్చారో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు ఉండగా వేలాది మంది విద్యను అభ్యసిస్తూ లబ్ధి పొందుతున్నారని అన్నారు. విద్యారంగంలో కొత్త శకం ఆవిష్కృతం అవుతుందన్నారు. గురుకుల విద్యలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని తెలిపారు. గుణాత్మక విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు చదువుల్లోనూ, క్రీడల్లోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారన్నారు. విద్యారంగ ప్రగతి పట్ల తెలంగాణ ప్రభుత్వానికున్న అంకితభావానికి, చిత్తశుద్ధికి ఇది నిదర్శమన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మనం బ్రతకడంతో పాటు మరికొంత మందిని బతికించాలని, పది మంది కోసం పని చేసిన వాళ్ళు సమాజంలో మహానుభావులుగా మిగిలిపోతారని, అలాంటి పవిత్రమైన వృత్తి లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమాజానికి అవసరమైన ఉన్నత వ్యక్తులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ప్రపంచాన్ని సృష్టించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అయితే విద్యార్థులకు చదువుతోపాటు, సంస్కారాన్ని నేర్పించాల్సిన అవసరం ఉందని, నవ సమాజ నిర్మాణం, సమాజ మార్పు ఉపాధ్యాయుల పై ఆధారపడి ఉందని, అందువల్ల ఉపాధ్యాయులు గురుతర బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సామాన్య మధ్య తరగతి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దే ప్రతి ఒక్కరూ గురువేనని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం తోపాటు, దేశానికి అవసరమైన ఉత్తమ పౌరులను తీర్చి దిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. తాను కూడా ఉపాధ్యాయునిగా పనిచేశానని తెలిపారు. రాయడం లేని రోజులలో ఉపాధ్యాయ వృత్తికి, ఉపాధ్యాయునికి ఎంతో గొప్పతనం ఉందని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో సీఎం కేసీఆర్ తెలంగాణలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు ఉత్తమ ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మీ అందరికీ బాధ్యత కూడా పెరుగుతుంది అని తెలిపారు. మన రాష్ట్రంలో వస్తున్న మంచి పరిణామంలో భాగంగా విద్యా రంగంలో కూడా మంచి పరిణామం వచ్చేలా మీరంతా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కాలే యాదయ్య, జైపాల్ యాదవ్, ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ సిఈఓ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో సత్యనారాయణరెడ్డికి నర్సింహులపేట మండల ఆత్మీయ వీడ్కోలు





**శుభ తెలంగాణ :**నర్సింహులపేట మండల పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎం సత్యనారాయణ రెడ్డికి మండల కేంద్రంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ప్రజల పట్ల అంకితభావం, కృషి విజయాలు సాధించారని కొనియాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు మరియు సమస్యల పరిష్కారంలో ఆయన సహకారం మరియు మార్గదర్శకత్వం కోసం వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాద్ జిల్లాలోని అత్యంత ప్రగతిశీలమైన అభివృద్ధి చెందిన మండలాలలో ఒకటిగా నిలిచిన నర్సింహులపేట మండలంలో పనిచేయడం సంతోషంగా ఉందని ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వివేక్, ఎస్సై గంద్రతి సతీష్, ఎంపీఓ సోములాల్, ప్రజా ప్రతినిధులు , సర్పంచ్ రజిత రామ్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారో బార్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద రోడ్డుపై గుంతలు పూడ్చిన యువకులు



**రాయికోడ్ శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైనరాయికోడ్ నుండి రాయికోడ్ చౌరస్తా కు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడి వాహనాచోదకులు పడుతున్న తీవ్ర ఇబ్బందులను గమనించిన స్థానిక యువకులు బి తుకారం, మొట్లకుంట సంగమేష్, మండలి కుమార్, గువ్వా సురేష్, అంజయ్య, తదితరులు కలిసికట్టుగా వారి స్వంత ట్రాక్టర్ లో మట్టిని తెచ్చి ఆ గుంతలు పూడ్చారు, వీరిని చూసి పలువురు అభినందించారు, ఇప్పటికైనా స్పందించి అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే పాడైన రోడ్లను మరమ్మతులు చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రజలకు అందుబాటులో ఉండాలి..

- అర్ధరాత్రి కమిషనరేట్ పరిధిలోని పీఎస్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాచకొండ సిపి..
- పోలీసు సిబ్బంది పనితీరు పరిశీలన..



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 05 శుభ తెలంగాణ :** శాంతి భద్రతల పరిరక్షణ, సిబ్బంది పనితీరు సమీక్ష, నేరాల అదుపు చర్యలలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి, ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, మీర్పేట్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్మెట్, సరూర్నగర్, చైతన్యపురి పోలీస్ స్టేషన్లను కమిషనర్ డిఎస్. చౌహాన్ ఐపిఎస్ సోమవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లో రాత్రిపూట విధుల్లో ఉన్న సిబ్బంది, పెట్రోల్ కార్లు మరియు బ్లూ కోల్ట్స్, కానిస్టేబుల్, ఇతర స్థాయిల అధికారుల పనితీరు పరిశీలించారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. రాత్రి పూట విధుల్లో మరింత శ్రద్ధగా పనిచేయాలని, తద్వారా స్మగ్లింగ్ వంటి వివిధ రకాల అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవచ్చని తెలిపారు. రాత్రి పూట పని చేసే ఉద్యోగులు, మహిళలు, ఇతరులకు ఎటువంటి వేదింపులు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం వచ్చే ఫోన్ కాల్స్ కు తక్షణమే స్పందించి, బాధితులకు సత్వర న్యాయం అందించాలని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది సమర్థవంతంగా పని చేసేలా మానిటర్ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లకు సంబంధించిన వెహికల్ చెకింగ్ పాయింట్స్ లను సందర్శించి ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూడాలని, గంజాయి స్మగ్లింగ్ ను అరికట్టాలని సిబ్బందికి సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శుభ తెలంగాణ :**బీబీనగర్ మండలంలోని జమీలాపెట్ గ్రామానికి చెందిన భాష బోయిన లక్ష్మయ్య ఇటివలే అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులకు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 10000/రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్, జమీలపెట్ గ్రామ శాఖ అధ్యక్షుడు బార్ల మల్లికార్జున్ రెడ్డి,
ఉపాధ్యక్షులు రొంపి నర్సింగరావు మరియు మడిపడిగా ఆంజనేయులు, బండారి నర్సింగ్, లక్ష్మణ్ కుమార్, హర్షద్ అలీ బండారి మహేందర్, ఎర్నోళ్ల మహేష్,నడిమింటి రాజు, బార్ల వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసిరి గాని శ్రీకాంత్, భాను ప్రసాద్, సయ్యద్ ఫాహిం తదితరులు పాల్గొన్నారు

## పోషణ మాసం ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

**నేటి నుంచి పోషణ మాసోత్సవాలు**

**శుభ తెలంగాణ :**నర్సింహులపేట,మండల కేంద్రంలో మంగళవారం పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోంది. ఇందుకోసం యేటా పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోంది. గర్భి ణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థి తులపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల



నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది లలిత,ఆయా దోమల లలిత, కొమ్ము లావణ్య,సుమలత, సునీత,అఖిల,అనూష తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం - ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా .నారాయణఖేడ్ మండల పరిధిలోని హుక్రాన గ్రామానికి చెందిన రాం రెడ్డి కుమారుడు బసి రెడ్డి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 100,000/-(లక్షల రూపాయల )చెక్కును మంగళవారం రోజు నారాయణాఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఅందజేసిన ఎమ్మెల్యే .ఈ సందర్బంగా ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో మంది పేదలు కార్పొరేట్ వైద్యం చేసుకుంటున్నారని చెప్పారు. గతంలో సీఎంఆర్ఎఫ్ మంజూరు కావాలంటే సంవత్సరాలు పట్టేదని, ఇప్పుడు రెండు, మూడు నెలల్లోనే మంజూరవుతుందన్నారు.వారితో పాటుగా మండల కో అప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గా గోలి శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు



**శుభ తెలంగాణ :**తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గా నియామకం గోలి శ్రీనివాస్ రెడ్డి అయిన సందర్బంగా గడ్డిఅన్నారం డివిజన్ బారాస పార్టీ నాయకులు ప్రతిక్, బన్నీ, రాఘవేంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## హయత్ నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నడిగొట్టు కిషోర్ నియామకం..



**శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన నడిగొట్టు కిషోర్ కు నియామక పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్, రంగా రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి జిలాని షేక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్, కళ్యాణ్, చిన్న, గోపి, హనుమంత్, ఉగాది శివ, కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ శ్రేణులు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com